క్లుప్తంగా

సామాజిక సేవలతో సంతృప్తి



కేక్ కట్ చేస్తున్న బ్యాంక్ ఉద్యోగుల సంఘం నేతలు

తిరుపతి అర్బన్ : సామాజిక సేవా కార్యక్రమాలతో సంతృప్తి ఉంటుందని తిరుపతి బ్యాంక్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జె. ధన్వంత్‌కుమార్ వెల్లడించారు. ఆదివారం నగరంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద ఆల్‌ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోషియేషన్ 80వ వ్యవస్థాప దినోత్సవం నిర్వహించారు. అనంతరం మనోవికాస్ కేంద్రంలో పిల్లలకు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే కచ్చపి ఆడిటోరియంలో బ్యాంకు ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన పోరాటాలపై చర్చించారు. సంఘం సభ్యులు భాస్కర్, నరసింహులు, జనార్ధన్, నందగోపాల్, యగ్నేష్, సుమలత, రేష్మ, నిర్మల, మహేష్, పవన్, వెంకట రెడ్డి, లక్ష్మీపతి పాల్గొన్నారు.

వంద పశువులకు వైద్యసేవలు



మందులు పంపిణీ చేస్తున్న కళాశాల అధికారులు

చంద్రగిరి : ఎస్వీ వెటర్నరీ వర్సిటీ పశు వైద్య కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వారు ఆదివారం తొండవాడలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 100 పశువులకు వైద్యసేవలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువులకు సంక్రమించే పలు వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతిరామయ్య, అధ్యాపకుడు డాక్టర్ వైకుంఠరావు, పశు వైద్యాధికారి కీర్తి, రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ జె.సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, అమరావతి, గుణరంజన్ పాల్గొన్నారు.

సమష్టిగా పోరాడుదాం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

తిరుపతి కల్చరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు, ప్రజలతో కలిసి పోరాడుదామని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి పి.వెంకటరత్నం పిలుపు నిచ్చారు. ఆదివారం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల రద్దుకు ఉద్యమించాలని సూచించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మే 1న చేపట్టే ర్యాలీ, బహిరంగ సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఐఎఫ్‌టీయూ నేతలు లోకేష్, అరుణ, సుజాత, నాగరత్న, రాణి, శాంతి, రేఖ, లక్ష్మీకళ పాల్గొన్నారు.

4న వివాహ పరిచయ వేదిక



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్ : రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో మే 4వ తేదీన ఒంగోలులో వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు సంఘం కన్వీనర్ నాదెండ్ల రాఘవ తెలిపారు. ఆదివారం అన్నారావు సర్కిల్ సమీపంలోని సంఘ కార్యాలయంలో ఉచిత వివాహ పరిచయ వేదిక కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, నేతలు జి.మనోజ్, మధుబాబు, సుధాకర్, మునిబాలకుమార్, కన్నెమడుగు మల్లికార్జున, సత్యనారాయణ, చంద్రమోహన్ పాల్గొన్నారు.


పవిత్రం.. పునరుత్థానం



వెస్ట్ చర్చిలో ప్రార్థనలు

తిరుపతి కల్చరల్/తిరుపతి రూరల్/పాకాల : ఏసు ప్రభువు పునరుత్థాన పండుగను క్రైస్తవ సోదరులు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పవిత్ర ఈస్టర్ సందర్భంగా తిరుపతిలోని వెస్ట్ చర్చి,ఈస్ట్ చర్చి, జగన్మాత,షెకీనా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తమ పూర్వీకుల సమాధులను సుందరంగా అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి వారిని స్మరించుకున్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ హరిపురం కాలనీలోని హోసన్నా మందిరంలో పాస్టర్ సాగర్ నేతృత్వంలో ప్రార్థన చేశారు. పాకాలలోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

అలరించిన సాంస్కృతికం



తిరుపతి రూరల్ : శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మోక్ష, లాస్య ప్రియ, ధ్రువర్షిత, దీక్షిత, గీతికా, పూజశ్రీత, ఇషితా, జెనిషా, దేవాన్షకిత, లాస్య, నైనిక, నైనిత, కల్పన సిరి, శ్రీదేవి, వరేణ్యా , దేవాన్షిక, చర్విక, నిహారిక, అర్పిత, నేహా శ్రీ, తన్విక ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం ఆకట్టుకుంది.

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే దిశగా నేటి యువత అడుగులు వేస్తోంది. పోటీ ప్రపంచంలో ఒత్తిడిని అధిగమించేందుకు సమ్మర్ క్యాంపులను చక్కగా వాడుకుంటోంది. వివిధ రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకునేందుకు ఆసక్తి చూపుతోంది. దాదాపు రెండు నెలల హాలిడేస్‌ను వృథా చేయకుండా ఇటు విజ్ఞానం.. అటు వినోదం సమన్వయం చేసుకుంటూ సృజనాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఆటపాటలతోపాటు ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

విజ్ఞానం.. వినోదం.. వేసవి విరామం!



స్విమ్మింగ్ చేస్తున్న విద్యార్థులు

- పిల్లల మనోవికాసానికి సమ్మర్ క్యాంపులు
- వినూత్న శిక్షణకు వేదికగా శిబిరాలు
- కోడింగ్.. ఏఐ నుంచి ఫైన్‌ఆర్ట్స్ వరకు ట్రైనింగ్
- క్రీడలు.. ఫిట్‌నెస్‌పై ఆసక్తిచూపుతున్న యువత

తిరుపతి మంగళం : చదువుల ఒడిలో శ్రమించి, పరీక్షలు ముగిసిన తర్వాత విశ్రమించే యువతను మరింతగా రాటు తేల్చేందుకు వేసవి శిబిరాలు ఉపయోగపడుతున్నారు. ఈ క్రమంలో తిరుపతి అనేక సమ్మర్ క్యాంప్‌లకు వేదికగా మారింది. వేసవి సెలవుల్లో సమయం వృథా చేయకుండా పిల్లలు పలు అంశాల్లో నైపుణ్యం సాధించేందుకు ప్రత్యేక శిబిరాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు వెలకట్టలేని అనుభవాలను అందిస్తున్నాయి. వినోదం, విజ్ఞానం సమ్మిళితంగా సమ్మర్ క్యాంపులు స్వాగతం పలుకుతున్నాయి.

ఈ మేరకు ప్రాథమిక స్థాయి నుంచి అడ్వాన్స్‌డ్ లెవల్ వరకు కోడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ వంటి రంగాల్లో శిక్షణ అందించేందుకు వివిధ సంస్థలు తిరుపతి నగరంలో ఉన్నాయి. స్పెషల్ ఇంటర్న్‌షిప్ మాడ్యూల్స్ సహా ప్రాజెక్టు ఆధారిత శిక్షణ ద్వారా విద్యార్థులకు రియల్–వరల్డ్ పరిజ్ఞానం అందిస్తున్నాయి.

కళారంగం దిశగా..

విద్య, వృత్తి పరమైన నైపుణ్యాలు ఎన్ని ఎన్నా ఏదో ఒక కళలో ప్రావీణ్యముండడంపై ఆదునిక తరం ఆసక్తి చూపుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియా పుణ్యమా అని వినూత్న వ్యక్తిత్వానికి కళలు ఒక ప్రామాణికంగా మారాయి. ఈ నేపథ్యంలో యువత దృష్టి కళల దిశగా మళ్లిందనే చెప్పాలి. నగరంలో మహతి, శిల్పారామం వంటి విభిన్న కళా వేదికలు, సంస్థలు పెయింటింగ్, సంగీతం, నృత్యం, థియేటర్ ఆర్ట్స్ వంటి రంగాల్లో వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నాయి.

శిక్షణ ఇప్పిస్తే అద్భుతాలు

సమ్మర్ క్యాంప్‌ల ద్వారా విద్యార్థులు కొత్త ప్రపంచాన్ని అన్వేషించే అవకాశం పొందుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తిని గుర్తించి, అందుకు అనుగుణంగా శిక్షణ ఇప్పిస్తే వారు భవిష్యత్‌లో అద్భుతాలు సృష్టిస్తారని సమ్మర్ క్యాంపుల నిర్వాహకులు, నిపుణులు సూచిస్తున్నారు.

ఫిట్ అండ్ స్పోర్ట్స్

యువత సక్సెస్ మంత్రం ఏదైనా ఉందంటే అది ఆరోగ్యం, ఫిట్‌నెస్ అని ఠక్కున చెప్పేస్తారు. ఆరోగ్య శిక్షణ, క్రీడలు, ఫిట్‌నెస్ రంగాలకు ప్రస్తుతం మంచి డిమాండ్, ఆదరణ ఉంది. ఈ రంగాల్లోని శిక్షణ అంశాలపై తిరుపతి వేదికగా అంతర్జాతీయ స్థాయి కేంద్రాలు ఉండడం విశేషం. స్విమ్మింగ్, యోగా, మార్షల్ ఆర్ట్స్, స్పోర్ట్స్ ట్రైనింగ్ వంటి అంశాల్లో శిక్షణ అందించడానికి అనేక సంస్థలు ఉన్నాయి. ఇవి పిల్లల శారీరక ఎదుగుదలకే కాకుండా, క్రమశిక్షణ, టీమ్ వర్క్, ఫోకస్ వంటి విలువలను పెంపొందించేందుకు దోహదపడుతున్నాయి.



స్విమ్మింగ్ నేర్చుకుంటున్న పిల్లలు

వ్యక్తిత్వ వికాసానికి పెద్ద పీట



సమ్మర్ క్యాంపులో పిల్లలకు శిక్షణ ఇస్తున్న టీచర్

అదనపు నైపుణ్యాలను కోరుకునే యువతలో అధికులు వ్యక్తిత్వ వికాస శిక్షణకే మొగ్గు చూపుతున్నారు. ఈ మేరకు నగరంలో అనేక ప్రత్యేక సంస్థలు కమ్యూనికేషన్ స్కిల్స్, పబ్లిక్ స్పీడింగ్, లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నాయి. ఇవి పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతోపాటు భవిష్యత్‌కు దిశానిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

నోటీస్ బోర్డు

- తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్.
- శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో 'సైన్స్, టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్' అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ఉదయం 9.30 గంటలకు ప్రారంభం.
- కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ వద్ద ధర్నా.
- వక్ఫ్ సవరణ చట్టానికి నిరసనగా ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ వద్ద ధర్నా.
- హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ వద్ద నిరసన .
- జాతీయ సంస్కృత వర్సిటీలో సాయంత్రం 5.30 గంటలకు తిరుమల సప్తగిరుల ప్రదక్షిణ యాత్ర మీట్.

8, 9న తుడా టవర్స్ వాణిజ్య గదుల వేలం

తిరుపతి తుడా : తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తుడా టవర్స్ వాణిజ్య గదులకు మే 8,9, తేదీల్లో ఈ–వేలం నిర్వహించనున్నట్లు తుడా ఉపాధ్యక్షులు మౌర్య తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ తుడా టవర్స్‌లో రెసిడెన్షియన్ ప్లాట్లకు వేలం నిర్వహించామన్నారు. ఈ క్రమంలోనే గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు లోని 31 వాణిజ్య గదులను ఈ–వేలం ద్వారా విక్రయించనున్నట్లు వెల్లడించారు. 2వేల నుంచి 3వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో కమర్షియల్ ప్లాట్లు ఉంటాయని వివరించారు. వివరాలకు www.tudaotwerr.in/, www.tudaap.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యం



మోహిత్‌రెడ్డితో వైఎస్సార్‌సీపీ చంద్రగిరి మండల కమిటీ నేతలు

తిరుపతి రూరల్ : వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రగిరి, రామచంద్రాపురం మండల నేతలు స్పష్టం చేశారు. పార్టీ మండల కమిటీలో పదవులు పొందిన నేతలు ఆదివారం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి ఇంటికి చేరుకున్నారు. మోహిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమను పార్టీ పదవులకు సిఫార్సు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతల అరాచకాలు, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. పంచాయతీస్థాయి నుంచి పార్టీని పటిష్టంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ క్రమంలోనే మోహిత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పార్టీ పదవులు పొందిన నేతలకు చెవిరెడ్డి అభినందనలు తెలిపారు. జగనన్న ఆదేశాలకు అనుగుణంగా సమష్టిగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ రామచంద్రాపురం మండల నేతలు

వైఎస్సార్‌సీపీ మండల కమిటీ నియామకం

తిరుపతి రూరల్ (ఎర్రావారిపాళెం) : వైఎస్సార్‌సీపీ ఎర్రావారిపాళెం మండల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడిగా నాగార్జునరెడ్డి, ఉపాధ్యక్షులుగా రామచంద్రారెడ్డి, లక్ష్మీరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా వెంకట సిద్దులు, లక్ష్మీపతినాయుడు, వెంకటమునినాయుడు, సురేంద్రరెడ్డి, సెక్రటరీలుగా గంగాదర్‌రెడ్డి, బాబు (శివశంకర్), శంకర్‌రెడ్డి, రాజుహరికృష్ణ, వెంకటరమణ నియమితులయ్యారు.

గ్రామ కమిటీ	అధ్యక్షులు
యల్లమంద :	రెడ్డెప్పనాయుడు (బాబు)
ఉస్తికాయల పెంట :	వీరకార్జున
కోటకాదపల్లి :	పురుషోత్తంరెడ్డి
వీఆర్ అగ్రహారం :	చంద్ర
బోడేవాండ్లపల్లి :	రవి
కూరపర్తివారిపల్లి :	వి.రఘునాథరెడ్డి
నెరబైలు :	హరినాథరెడ్డి
చింతగుంట :	రమేష్
కమలయ్యగారిపల్లి :	సురేంద్రరెడ్డి
చెరుకువారిపల్లి :	సిద్ధరామిరెడ్డి
ఉదయమాణిక్యం :	సుధీర్‌రెడ్డి
ఎర్రావారిపాళెం :	కృష్ణమూర్తి

అనుబంధ విభాగాలు	అధ్యక్షులు
యూత్ వింగ్ :	సన్నీ
మహిళా విభాగం :	కమలమ్మ
రైతు విభాగం :	శ్రీనివాసులురెడ్డి
బీసీ సెల్ :	వెంకటసిద్దులు
ఎస్సీ సెల్ :	కృష్ణమూర్తి
ఎస్టీ సెల్ :	రామమూర్తి
మైనార్టీ సెల్ :	మస్తాన్
క్రిస్టియన్ మైనార్టీ సెల్ :	సిద్దయ్య
స్టూడెంట్ వింగ్ :	బబ్లు
పంచాయతీ రాజ్ వింగ్ :	రమేష్
ఆర్‌టీఐ వింగ్ :	బాలాజీ
వలంటరీ వింగ్ :	మనోహర్ రెడ్డి
వాణిజ్య విభాగం :	కె.రెడ్డిప్రసాద్
వైఎస్సార్‌టీయూసీ :	మురళి
అంగన్‌వాడీ వింగ్ :	ఉష
సాంస్కృతిక విభాగం :	డి.వెంకటరమణ
సోషల్ మీడియా వింగ్ :	అరవింద్
దివ్యాంగుల విభాగం :	భాస్కర్‌రెడ్డి
పబ్లిసిటీ వింగ్ :	జయంత్
బూత్ కమిటీ వింగ్ :	ఇ.ప్రవీణ్‌రెడ్డి
ఐటీ వింగ్ :	కొమ్మాక సుధీర్
గ్రీవెన్స్ వింగ్ :	ఎన్.వీరనాగేంద్ర

యువతకు కౌన్సెలింగ్



యువకులతో మాట్లాడుతున్న సీఐ రామకృష్ణ

తిరుపతి క్రైమ్ : నగరంలోని పలు ప్రాంతాల్లో యువతకు ఆదివారం పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నడిరోడ్డుపై కేకులు కట్ చేస్తూ, వీడియోలు, సెల్ఫీలు తీసుకుంటూ వీరంగం సృష్టిస్తున్న వారిని పోలీసులు గుర్తించే పనిలో పడ్డారు. ఈ క్రమంలో ఫ్లైఓవర్లతోపాటు, పలు రహదారుల వద్ద యువతను పిలిచి ఈస్ట్ పోలీస్ స్టేషన్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు కౌన్సెలింగ్ చేపట్టారు.

వస్త్ర వ్యాపారులకు నూతన కమిటీ



అధ్యక్ష, కార్యదర్శులను అభినందిస్తున్న అతిథులు

తిరుపతి కల్చరల్ : తిరుపతి క్లాత్ అండ్ రెడీమేడ్స్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం ఆదివారం ఓ ప్రైవేటు హోటల్‌లో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆముదాల ప్రభాకర్, కార్యదర్శిగా సుబ్రమణ్యం (పరదాలమణి), కోశాధికారిగా సాగర్‌తోపాటు, ఐదుగురు ఉపాధ్యక్షులు, ఐదుగురు సహాయ కార్యదర్శులు, ఐదుగురు స్పెషల్ అడ్వైజర్లు, 21 మంది సభ్యులు, పీఆర్‌ఓగా ప్రకాష్ బచ్చు ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీ నేతలు నవీన్ కుమార్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, ప్రవీణ్, సురక్ష డెవలపర్స్ వంశీకృష్ణారెడ్డి, డాక్టర్ హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

మెకానిక్‌లకు కంటి పరీక్షలు

తిరుపతి కల్చరల్ : యూత్ హాస్టల్‌లో సురేంద్ర కంటి ఆస్పత్రి వారు నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీబాలాజీ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్‌లు, వారి కుటుంబీకులకు కంటి పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ మెకానిక్‌లకు తమ ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలందించేందుకు సహకరిస్తామన్నారు. సంఘం అధ్యక్షుడు మోహన్, వ్యవస్థాపకులు ఎన్‌ఆర్ బాషా, కృష్ణారెడ్డి, కార్యదర్శి హరిప్రసాద్, ఉపాధ్యక్షుడు చందు, కోశాధికారి ఎస్.షఫీ, వి.ఆనంద్ ,ఏఎం గోపి, మధుకుమార్, ప్రసాద్, జాకీర్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

సర్పంచ్ గృహ ప్రవేశానికి పెద్దిరెడ్డి



ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పాకాల : పూతలపట్టు మండలం చిటిపిరాళ్ల సర్పంచ్ ఎ.జయచంద్రారెడ్డి పాకాలలోని భారతంమిట్టలో నూతంగా ఇల్లు నిర్మించుకున్నారు. ఆదివారం ఈ మేరకు గృహ ప్రవేశం చేశారు. మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. సర్పంచ్ కుటుంబీకులకు శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కుమార్‌రాజా, పూతలపట్టు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు తలపులపల్లి బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్.. హైకోర్టుకు మ్యాటర్!

తిరుపతి రూరల్ : మండలంలోని తుమ్మలగుంటలో నిరుపేదల ఇళ్లకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయకపోవడంపై హైకోర్టును ఆశ్రయించినట్లు సర్పంచ్ సుబ్బరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బుజ్జమ్మ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ నగదు కట్టినప్పటికీ విద్యుత్ అధికారులు మీటర్లు ఏర్పాటు చేయకపోవడంపై రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎన్‌ఓసీ ఇచ్చారనే కారణంతో అన్ని అనుమతులు ఉన్నప్పటికీ పేదలను వేధిస్తున్నారని మండిపడ్డారు. అదే సర్వేనంబర్‌లో ఇళ్లు నిర్మించుకున్నవారికి గతంలో మీటర్లు ఏర్పాటు చేశారని, ఈ మేరకు ఆధారాలను కోర్టుకు సమర్పించినట్లు వివరించారు. నిరుపేదలు కష్టపడి గృహాలు నిర్మించుకుంటే విద్యుత్ మీటర్ మంజూరు చేయకుండా అధికారులు సుమారు పది నెలలుగా వేధిస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ ఏఈఈ, డీఈ, ఈఈ, ఎస్ఈ, సీఈ, సీఎండీలను ప్రతివాదులుగా చేర్చినట్లు వెల్లడించారు.

పురస్కార గ్రహీతలకు సత్కారం



జర్నలిస్టులను సత్కరిస్తున్న ప్రెస్‌క్లబ్ కమిటీ

తిరుపతి సిటీ : రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్టులు మైనా స్వామి, పురుషోత్తం నాయుడును ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ కమిటీ ఘనంగా సత్కరించింది. ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మురళి, బాలచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతులమీదుగా మైనా స్వామి పురుషోత్తం నాయుడు అవార్డులు అందుకోవడం తిరుపతి జర్నలిస్టులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. అనంతరం అవార్డు గ్రహీతలకు శ్రీవారి చిత్రపటం బహూకరించారు. ప్రెస్ క్లబ్ కమిటీ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, కె.గిరిబాబు, నేతాజీ, దినేష్, సీనియర్ జర్నలిస్టులు నగేష్, గాంధీ, కమిటీ జాయింట్ సెక్రటరీలు జగదీష్ ,విజయ్, మాధవ్ , ఈసీ మెంబర్ జయశంకర్ పాల్గొన్నారు. ఈ క్రమంలోనే తిరుపతి ప్రెస్ క్లబ్ కో–ఆప్షన్ సభ్యులుగా నియమితులైన తులసీరాయల్, కృష్ణ యాదవ్, శ్రీనివాసులు, శ్రీనాథ్‌ను ఘనంగా సత్కరించారు.

కబ్జా చేసి.. బెదిరింపులు!



మాట్లాడుతున్న బాధితుడు మనోహర్

తిరుపతి సిటీ : పద్మావతిపురం కైకాల చెరువు ప్రాంతంలోని తమ రెండు ఎకరాలను శ్రీమన్నారాయణరెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారని, ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని బాధితుడు మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. పాత సర్వే నంబర్–3, కొత్త సర్వే నంబర్ 3-2సీ-2ఈ2లోని రెండు ఎకరాలు తన భార్య ఆర్.రేఖ పేరుపై ఉందన్నారు.ఈ మేరకు పక్కాగా అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయని వెల్లడించారు. అయితే మబ్బు దేవనారాయణరెడ్డి అనుచరులమని చెప్పుకుంటూ శ్రీమన్నారాయణరెడ్డి తమ భూమిని ఆక్రమించి షెడ్లు నిర్మించాడని, బోర్డు కూడా ఏర్పాటు చేశారని వాపోయారు. ఇదెక్కడి అన్యాయమని అడిగితే 20మందితో వచ్చి దౌర్జన్యం చేశాడని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరారు.



ఘనంగా కాన్వకేషన్ డే

చంద్రగిరి ఆర్‌ఎఫ్ రోడ్డులోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో ఆదివారం ఘనంగా కాన్వకేషన్ డే నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల చైర్మన్ హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు నేర్పిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

– చంద్రగిరి